నమస్తే తెలంగాణ
నిజామాబాద్, ఆదివారం 16 మార్చి 2025
SUNDAY, MARCH 16, 2025

అనాథ వృద్ధాశ్రమానికి సరుకులు అందజేత

సరుకులు అందజేస్తున్న ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగ సభ్యులు

మోస్రా (చందూర్), మార్చి 15: మోస్రా మండలంలోని చింతకుంటలో ఉన్న అనాథ వృద్ధాశ్రమానికి శనివారం నిత్యావసర సరుకులను అందజేశారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగ జిల్లా అధ్యక్షుడు పోల విఠల్‌రావు సహకారంతో రెండు నెలలకు సరిపడా సరుకులను నిర్వాహకులు మోహన్‌కు అందజేశారు. కార్యక్రమంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బిజిగం చైతన్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పోల దివ్య, కోశాధికారి గోరంటి వసుధ, కుసుమ, చింతవార్ రాధిక, గైనకాలజిస్టు శాంతి, వాసవి క్లబ్ గవర్నర్ గట్టు మహారాణి పాల్గొన్నారు.

ఘనంగా గురుగ్రంథ్ శోభయాత్ర

గురుగ్రంథ్ శోభయాత్రను నిర్వహిస్తున్న సిక్కు సోదరులు

సుభాష్‌నగర్, మార్చి 15: రంగుల హోలీ పండుగను సిక్కులు శనివారం ఘనంగా నిర్వహించారు. గాజుల్‌పేట్‌లోని గురుద్వార్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేసి రంగులు చల్లుకున్నారు. సాయంత్రం గురుగ్రంథ్ శోభయాత్రను గురుద్వార్ నుంచి ఇంద్రపూర్ వరకు నిర్వహించారు. శోభయాత్రలో భాగంగా సిక్కులు కత్తి విన్యాసాలు చేశారు.

నవీన ఆవిష్కరణలకు మూలం గణితశాస్త్రం

3.14 ఆకృతిలో కూర్చొని గణిత శాస్త్ర ఆకాంక్షను తెలుపుతున్న విద్యార్థులు

సిరికొండ, మార్చి 15: మానవ జీవితం లెక్కలతో ముడిపడి ఉన్నదని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ నర్సయ్య అన్నారు. అంతర్జాతీయ గణిత దినోత్సవం పై (Π) దినోత్సవాన్ని శనివారం సత్యశోధక్ పాఠశాలలో నిర్వహించారు. విద్యార్థులు 3.14, పై ఆకృతిలో కూర్చొని గణితశాస్త్ర ఆకాంక్షను తెలియపర్చారు. విద్యార్థులకు పై విలువ వంద దశాంశాల వరకు లెక్కించి తెలుపు పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

జగదీశ్వర్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్‌యాదవ్

ఎడపల్లి మండల కేంద్రంలోని సాటాపూర్ గేట్ వద్ద సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

శక్కర్‌నగర్, మార్చి 15: అసెంబ్లీ సమావేశాల నుంచి ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డిని సస్పెండ్ చేయడం శోచనీయమని బోధన్ బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్‌పై నిరసన వ్యక్తం చేస్తూ శనివారం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ మాట్లాడుతూ..ప్రజా సమస్యలపై గొంతెత్తుతూ, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే సభనుంచి బహిష్కరిస్తారా? అని ప్రశ్నించారు. తక్షణమే ఆయనపై వేసిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో నాయకులు నక్క లింగారెడ్డి, బెంజర్ గంగారాం, రవి శంకర్ గౌడ్, ప్రవీణ్ నాయక్, ఎన్ఆర్ఐ అహ్మద్, సాగర్, నసీర్ పటేల్, సాయిలు, ఎండీ ఇంతియాజ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నవీపేటలో సీఎం దిష్టి బొమ్మ దహనం..

నవీపేట,మార్చి 15: మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డిని శాసన సభ నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలోని శివాజీ విగ్రహం వద్ద బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి సీఎం దిష్టి బొమ్మను దహనం చేశారు. తక్షణమే జగదీశ్వర్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటును ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాస్తారోకోతో కొద్దిసేపు వాహనాలు నిలిచి పోయాయి. స్థానిక ఏఎస్సైలు మోహన్‌రెడ్డి, యాదగిరిగౌడ్ ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళ కారులకు నచ్చజెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని, లేనిచో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు తెడ్డు పోశెట్టి, న్యాలకంటి అబ్బన్న, దొంత ప్రవీణ్‌కుమార్, లోకం నర్సయ్య, సూరిబాబు, అల్లం రమేశ్, గైని మోహన్, ఈర్నాల స్వామి, కరిపె మల్లేశ్, అల్తాఫ్, మంత్రి గంగాధర్, రమేశ్, సతీశ్, బంద్రరాములు, పల్లెవ్వ, ఒడ్డె రవి, అఫ్సర్, జనార్దన్, నరహరి, చిన్నోల్ల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లిలో..

ఎడపల్లి, మార్చి 15: ఎడపల్లి మండల కేంద్రంలోని శాటాపూర్ గేట్‌లో బీఆర్‌ఎస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. సాటాపూర్ గేట్‌కు చేరుకున్న బీఆర్‌ఎస్ నాయకులు అసెంబ్లీలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు వేయడాన్ని నిరసిస్తూ సీఎం దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీరాం, మాజీ ఎంపీపీ కె.శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, నాయకులు హన్మాండ్లు, సురేశ్ గౌడ్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

సస్పెన్షన్ ఎత్తివేయాలి..

రెంజల్, మార్చి 15 : అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేని సీఎం రేంత్‌రెడ్డి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌ను భేషరుతుగా వెనక్కు తీసుకొని సభామర్యాదలు కాపాడాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి రాఘవేందర్‌యాదవ్ డిమాండ్ చేశారు. మండలంలోని సాటాపూర్ తెలంగాణ చౌరస్తాలో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సీఎం దిష్టి బొమ్మను ఉరేగింపుగా తీసుకువచ్చి ప్రధాన కూడలి వద్ద దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు డాక్టర్ తెలంగాణ శంకర్, తిరుపతి రాము, ప్రవీణ్, ఫిరాజుద్దీన్, భూమేశ్, ముఖీం తదితరులు పాల్గొన్నారు.

మేక, గొర్రెలపై చిరుత దాడి

- 20 రోజులుగా జీవాలను చంపుతున్న చిరుత
- భయాందోళనలో మల్కాపూర్ తండావాసులు
- బోను ఏర్పాటు చేసి చిరుతను బంధించాలని వేడుకోలు

సారంగాపూర్, మార్చి 15: మండలంలోని మల్కాపూర్ తండా శివారులో ఇటీవల నాలుగు రోజుల వ్యవధిలోనే చిరుత దాడి చేసిన ఘటనలో ఒక మేక, గొర్రె మృత్యువాత పడ్డాయి. గ్రామస్తులు శనివారం వివరాలు వెల్లడించారు. గ్రామానికి చెందిన చోక్లానాయక్ తన మేకలు, గొర్రెలను మేత కోసం సమీపంలోని గుట్ట ప్రాంతానికి ప్రతిరోజూ తీసుకెళుతుంటాడు. నాలుగు రోజుల క్రితం మేకలను మేత మేపుకుని ఇంటికి వస్తున్న క్రమంలో సాయంత్రం 6.30 గంటలకు చెరువు పక్కనే ఉన్న ఒర్రెలో దాగి ఉన్న చిరుత ఒక్కసారిగా ఒక మేకపై దాడి చేసి చంపివేసింది. రెండు రోజుల క్రితం బానోత్ గోపి కొట్టంలో కట్టేసి ఉంచిన గొర్రెపై దాడి చేసి చంపివేసింది. 20 రోజుల క్రితం ఇదే గ్రామంలో రెండుసార్లు రెండు లేగదూడలపై చిరుత దాడి చేసి చంపివేసింది. ఈ విషయాన్ని గ్రామపెద్దలు ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఫారెస్ట్ రేంజ్ అధికారి సంజయ్‌గౌడ్ సిబ్బందితో వెళ్లి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. చిరుత అని అధికారి ధృవీకరించారు. చిరుతను బంధించి తీసుకెళ్లడానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రేంజ్ అధికారికి విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 20 రోజుల వ్యవధిలోనే చిరుత దాడి చేసి రెండు లేగ దూడలు, రెండు మేకలు, గొర్రెలను చంపివేసింది.చిరుతను బంధించేందుకు బోను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేని యెడల అటవీశాఖ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చి ఆందోళన చేస్తామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొన్న విద్యార్థులు

కోటగిరి, మార్చి 15: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని కోటగిరి పాలిటెక్నిక్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ స్వర్ణ అన్నారు. శనివారం మండ కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో క్లస్టర్ ఆఫ్ బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ 2025 నిర్వహించారు. కళాశాల మైదానంలో వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, పరుగు పందెం పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల స్పోర్ట్స్ ఇన్‌చార్జి గంగారాం తదితరులు పాల్గొన్నారు.

సీపీనిన కలిసి అర్బన్ ఎమ్మెల్యే, బోధన్ సబ్ కలెక్టర్

సీపీకి మొక్కను అందజేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, యువ నాయకుడు మార ప్రభు

వినాయక్‌నగర్, మార్చి15: ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యను శనివారం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సీపీ కార్యాలయంలో కలిసి పుల మొక్కను అందజేశారు. అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాలపైన ఉక్కు పాదం మోపి, యువత వాటి బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. నగరంలో జరుగుతున్న వరుస దొంగతనాలను అదుపులోకి తేవాలని అన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్య, ఫుట్ పాత్ కబ్జాలు, అక్రమ భూ కబ్జాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి అంశంలో తన పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పోలీస్ కమిషనర్ సాయి చైతన్యను ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. సీపీ సాయి చైతన్యను యువ నాయకుడు మాజీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యుడు మార ప్రభు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సీతారాముల కల్యాణ తలంబ్రాల కోసం బుక్ చేసుకోవాలి

ఖలీల్‌వాడి, మార్చి 15: ఉమ్మడి జిల్లాల ప్రజలకు వచ్చేనెల 6న శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో సీతారాముల కల్యాణంలో వినియోగించిన తలంబ్రాలు, ముత్యాలను ఆర్టీసీ కార్గో ద్వారా ఇంటికి అందజేయనున్నట్లు ఆర్టీసీ ఆర్‌ఎం జ్యోత్స్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14 నుంచి రూ.151 చెల్లించి బుక్ చేసుకున్న వారికి ఇంటికే సీతారాముల వారి కల్యాణ తలంబ్రాలు ఆర్టీసీ కార్గో సేవ ద్వారా అందించనున్నట్లు తెలిపారు. ఆర్మూర్ ఆర్టీసీ డిపో పరిధిలోని వారు 7396889496, బోధన్ 9676747174, నిజామాబాద్-1 డిపో 9154298727, నిజామాబాద్-2 డిపో 7396889496, బాన్సువాడ 9154298729, కామారెడ్డి 9154298729, ఆర్‌ఎం కార్యాలయం 863996947 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

18న తైబజార్ వేలం

డిచ్‌పల్లి, మార్చి 15: నడ్పల్లి గ్రామపంచాయతీకి సంబంధించిన తైబజార్ వేలం ఈనెల 18న నిర్వహించనున్నట్లు గ్రామపంచాయతీ స్పెషల్ అధికారి శ్రీనివాస్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి నిట్టు కిషన్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఉదయం 10 గంటలకు హాజరు కావాలని కోరారు.

విద్యార్థులకు పాటల పోటీలు

మాట్లాడుతున్న అబ్దుల్

ధర్పల్లి, మార్చి 15: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు శనివారం పాటల పోటీలు నిర్వహించారు. భగత్ సింగ్ 94వ వర్ధంతిని పురస్కరించుకుని విద్యార్థులకు అరుణోదయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఆధ్వర్యంలో పాటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి సుమలత, నాయకులు బాలయ్య, శంకర్, సంజీవ్, గంగారాం, ఎల్లయ్య, భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మీసేవా కేంద్రాలపై చర్యలు తీసుకోవాలి

ఆర్మూర్‌టౌన్, మార్చి15: మీసేవా కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఐ నాయకులు శనివారం ఆర్మూర్ పట్టణంలోని తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా నాయకుడు ఆరెపల్లి సాయిలు మాట్లాడుతూ పట్టణంలో ఉన్న మీసేవా నిర్వాహకులు పనుల నిమిత్తం వచ్చే ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. నిర్వాహకులు కస్టమర్ల దగ్గర నుంచి ఎక్కువ డబ్బులు తీసుకుంటున్నారని, వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని, అటువంటి వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ఆర్మూర్‌టౌన్,మార్చి15: సమాచార హక్కు చట్టంపై ఆ చట్టం జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది గటడి ఆనంద్ పట్టణంలోని రాంమందిర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తమకు కావాల్సిన సమాచారం తెలుసుకోవడానికి ఈ చట్టం ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రతి విద్యార్థీ ప్రశ్నించేతత్వం అలవర్చుకోవాలని సూచించారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడి మృతి

మాక్లూర్, మార్చి 15 : మండలంలోని చిన్నాపూర్ గ్రామానికి చెందిన బోగుల సాయిలు (30) ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం .. సాయిలు హోలీ సందర్భంగా గ్రామంలో ముస్లింలతో కలిసి శుక్రవారం హోలీ సంబురాల్లో పాల్గొన్నాడు. అనంతరం స్నేహితులతో కలిసి గ్రామశివారులోని చెరువులో స్నానం చేయడానికి వెళ్లగా చెరువులో తీసిన గుంతలో పడి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శుక్రవారం మిస్సింగ్ కేసు నమోదు కాగా శనివారం చెరువులో మృతదేహం లభించింది. ఘటన స్థలానికి వెళ్లి భార్య గంగు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

వేల్పూర్, మార్చి 15 : మండలంలోని రామన్నపేట్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ నర్సారెడ్డి శనివారం ప్రారంభించారు. కార్యక్రమం లో దామోదర్‌గౌడ్, రమణ, పీఆర్‌ఈ శ్రీనివాస్, జీపీ కార్యదర్శి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్‌రెడ్డి, శోభన్‌రెడ్డి, హరీశ్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సుమన్, తెడ్డు భూమేశ్వర్, నాగుల గంగాధర్, లింబారెడ్డి పాల్గొన్నారు.

చెత్తను డ్రైనేజీలో వేయొద్దు

రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

ఆర్మూర్‌టౌన్, మార్చి 15 : చెత్తను ఎవరూ డ్రైనేజీలో వేయొద్దని ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు సూచించారు. పట్టణంలోని పలు వార్డుల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను శనివారం పరిశీలించారు. చెత్త సేకరణ, డ్రైనేజీ క్లీనింగ్, మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయా అని స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

వినియోగదారుల హక్కుల పరిరక్షణకు పాటుపడాలి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కిరణ్

కంఠేశ్వర్, మార్చి 15: వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం సంబంధిత శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ సూచించారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వినియోగదారుల హక్కులు, బాధ్యతలను తెలియజేశారు. వస్తుసేవల్లో మోసాలు ఎదురైనప్పుడు ఎవరికి ఫిర్యాదు చేయాలి తదితర అంశాలపై వినియోగదారులను చైతన్యపర్చే కార్యక్రమాలు నిర్వహించాలని వినియోగదారుల సంఘాలకు సూచించారు.ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు వినియోగదారులకు వారి హక్కులు, బాధ్యతలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అందుబాటులోకి వచ్చిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో నాణ్యమైన వస్తువులు, సేవలను గుర్తించేందుకు ఉన్న అవకాశాలను తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల వితరణ

పరీక్ష ప్యాడ్‌లను జిల్లా పరీక్ష విభాగం అసిస్టెంట్ కమిషనర్ విజయ్‌భాస్కర్

రెంజల్, మార్చి 15 : మండలంలోని నీలా ఉన్నత పాఠశాలలో శనివారం పదోతరగతి విద్యార్థులకు జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ విజయ్‌భాస్కర్ పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయుడు జలంధర్‌గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు ప్యాడ్లను వితరణ చేయగా విజయ్‌భాస్కర్ చేతుల మీదుగా అందజేసినట్లు హెచ్‌ఎం ఇల్తేపు శంకర్ తెలిపారు. రెంజల్ పాఠశాల ఉపాధ్యాయుడు వినోద్‌కుమార్ గ్రూప్-1 ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించటంపై పాఠశాల తరపున సన్మానించారు. ఎంఈవో ఆంజనేయులు, పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు తాళ్ల సామలింగంగౌడ్, కిశోర్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలకు సౌండ్‌సిస్టమ్ వితరణ

సౌండ్ సిస్టమ్‌ను పాఠశాలకు అందజేస్తున్న దాత రాంచందర్

మోర్తాడ్(భీమ్‌గల్), మార్చి15 : భీమ్‌గల్ మండలం మెండోరా గ్రామంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలకు అదే గ్రామానికి చెందిన సుందరగిరి రాంచందర్ 120 వాట్స్ కలిగిన సౌండ్‌సిస్టమ్‌ను వితరణగా గ్రామకమిటీ ఆధ్వర్యంలో శనివారం పాఠ శాలకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం విజయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పెర్కిట్ పాఠశాలలో..

ఆర్మూర్‌టౌన్, మార్చి15: ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పదోతరగతి విద్యార్థులకు రాజన్న అనే వ్యక్తి విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లను వితరణ చేశారని హెచ్‌ఎం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా రాజన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

44 పాఠశాలల్లో ఏఐ కోర్సులు

బోధన్‌లోని ప్రభుత్వ మధుమలంచ ప్రైమరీ స్కూల్‌లో ప్రారంభించిన డీఈవో అశోక్

బోధన్‌లోని ప్రభుత్వ మధుమలంచ ప్రైమరీ స్కూల్‌లో ఏఐ కోర్సును ప్రారంభిస్తున్న డీఈవో అశోక్

జక్రాన్‌పల్లిలో ప్రారంభిస్తున్న కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎంఈవో శ్రీనివాస్

ఉప్లూర్ ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ తరగతులను ప్రారంభిస్తున్న ఎంఈవో

- పలు పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లను ప్రారంభించిన ఎంఈవోలు

బోధన్/ మోర్తాడ్/ వేల్పూర్/ బాల్కొండ/ రెంజల్/ జక్రాన్‌పల్లి/ సిరికొండ/ కోటగిరి, మార్చి 15: జిల్లాలోని 44 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో కృత్రిమ మేధ ద్వారా ఫౌండేషన్ లిటరసీ, న్యూమరసీ కార్యక్రమం కింద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కోర్సును శనివారం నుంచి ప్రారంభిస్తున్నామని డీఈవో అశోక్ వెల్లడించారు. పట్టణంలోని శక్కర్‌నగర్ మధుమలంచ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఏఐ కోర్సును ఆయన లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాల్లో ఒకే ప్రాంగణంలో ఉండి కంప్యూటర్లు అందుబాటులో ఉన్న పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా ఈ ఏఐ కోర్సును ప్రారంభిస్తున్నామన్నారు. 15 నుంచి కోర్సు బోధనను ప్రారంభించాల్సిందిగా ఎంపికచేసిన పాఠశాలల హెచ్‌ఎంలకు ఆదేశాలు జారీచేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పఠనా సామర్థ్యాలను మెరుగుపర్చే లక్ష్యంతో ఏఐని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఏఐ కోర్సుతో విద్యార్థుల బుద్ధి వికాసాన్ని పెంపొందించటతో పాటు వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దటానికి అవకాశం ఉంటుందన్నారు. ఏఐ కోర్సు కోసం ఆయా పాఠశాలల్లో కంప్యూటర్లతో పాటు హెడ్ ఫోన్స్, ఇంటర్నెట్ తదితర సదుపాయాలతో అవసరమైన ఎలక్ట్రానిక్ పరికరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బోధన్ ఎంఈవో నాగయ్య, కాంప్లెక్స్ హెచ్‌ఎం ఆరిఫ్, హైస్కూల్ హెచ్‌ఎంలు నరేందర్, సాయికిరణ్, ఉపాధ్యాయులు ప్రీతి, శివతేజ, సాగర్, శ్రీకాంత్, రిసోర్స్ పర్సన్ విజయ తదితరులు పాల్గొన్నారు. కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎంఈవో ఆంధ్రయ్య, కోనాపూర్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం రాంప్రసాద్ డిజిటల్ తరగతులను ప్రారంభించారు. కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు గిరిధర్, రాజన్న, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌గౌడ్, సుమలత, శిరీష, దేవన్న, కిషన్, రంగాచారి, శేఖర్, సీఆర్పీ రాజేశ్ తదితరులు పాల్గొన్నారు. వేల్పూర్ మండలంలోని మోతె గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా విద్యాబోధన తరగతులను హెచ్‌ఎం కృష్ణవేణి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం హనీశ్‌కుమార్, ఉపాధ్యాయుడు శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు. వేల్పూర్ మండలంలోని పడిగెల్ ఉన్నత పాఠశాలలో ఏఐ ల్యాబ్‌ను హెచ్‌ఎం, వీడీసీ సభ్యులు ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు రాంచందర్, సరోజినివీడీసీ సభ్యులు గంగారెడ్డి, సాయన్న, గంగాకిషన్, రాములు, సరోజిని, శంకర్, రాకేశ్, నాగరాజు, ప్రవీణ్, అజయ్, రేణుక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.బాల్కొండ మండలంలోని చిట్టాపూర్, కిసాన్‌నగర్ పాఠశాలల్లో ఏఐ విద్యను ఎంఈవో రాజేశ్వర్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రెంజల్ మండలంలోని వీరన్నగుట్ట ప్రాథమిక పాఠశాలలో ఆధారిత బోధన ల్యాబ్‌ను ప్రారంభించినట్లు ఎంఈవో కట్ట ఆంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు ఈశ్వర్, రాకేశ్, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, ఆశ్రిత, ఉమేరాపర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి మండలంలోని తొర్లికొండలోని జడ్పీహెచ్‌ఎస్, ప్రాథమిక పాఠశాలల్లో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌లను ఎంఈవో శ్రీనివాస్ శనివారం ప్రారంభించి మాట్లాడారు.కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గంగాజమున, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం జంగం అశోక్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సిరికొండ మండలంలోని రావుట్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా విద్యను అందించే కార్యక్రమాన్ని ఎంఈవో రాములు ప్రారంభించి మాట్లాడారు. హెచ్‌ఎం విజేత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం ఎంఈవో జడ్పీహెచ్‌ఎస్‌లో పదో తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించారు. ఆయన వెంట కాంప్లెక్స్ హెచ్‌ఎం రాజేశ్వర్, జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎంలు శ్రీనివాస్, బాలయ్య పాల్గొన్నారు. కోటగిరి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏఐ ల్యాబ్‌ను కోటగిరి ఇన్‌చార్జి ఎంఈవో శ్రీనివాసరావు ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కిరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోగ నివారణపై అవగాహన

వేల్పూర్, మార్చి 15 : మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద రోగ నివారణపై ఆరోగ్య సూచనలతో కూడిన అవగాహన సదస్సు శనివారం నిర్వహించినట్లు ఆరోగ్య సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా ఫైలేరియా వ్యాధిపై అవగాహన కల్పించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

అలరించిన కుస్తీపోటీలు



సాలంపాడ్ గ్రామంలో కుస్తీపోటీల్లో తలపడుతున్న మల్లయోధులు

బోధన్ రూరల్, మార్చి 15 : సాలూర మండలంలోని సాలంపాడ్ గ్రామంలో శనివారం సాయంత్రం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. కుస్తీపోటీలు అందరినీ అలరించాయి. హోలీ పండుగైన మరుసటి రోజు గ్రామంలో కుస్తీ పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ పోటీల్లో చుట్టు పక్కల గ్రామాల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి వచ్చి మల్లయోధులు తలపడ్డారు. విజేతలకు గ్రామస్తులు నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు బస్వంత్‌రావుపటేల్, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 20 నుంచి ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలు

ఖలీల్‌వాడి, మార్చి 15: జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలు ఏప్రిల్ 20 నుంచి ప్రారంభమవుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, కో-ఆర్డినేటర్ తుల రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకొని అభ్యర్థులకు తెలియజేయాలని సూచించారు. ఇంటర్మీడియెట్ ప్రాక్టికల్స్ ఏప్రిల్ 26 నుంచి మే 3 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.